




# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 214

పేజీలు : 4 వెల రూ.4/-


Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

బుధవారం 7 జనవరి 2026


# టీమ్ వర్క్... బెటర్ రిజల్ట్స్... ఇవే అభివృద్ధి మంత్రం

● 2026లోనూ పెట్టుబడుల ఫ్లో ఏపీ వైపే ఉండాలి ● విద్యుత్ రంగంలో సంస్కరణలు తెచ్చాం.. ట్రూ డౌన్ కు నాంది పలికా ● సూర్యలంక బీచ్ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

● 14వ ఎస్ఐపీబీ సమావేశంలో సీఎం చంద్రబాబు ● రూ.19,391 కోట్ల పెట్టుబడులకు, 11,753 ఉద్యోగాలకు ఆమోదం ● ఏపీ ఐటీ ఇన్ఫ్రా కనెక్ట్ పోర్టల్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి



**అమరావతి,కలంకౌంటర్ :** 2025వ సంవత్సరంలో టీమ్ వర్క్ తో చేయడం వల్లే పెట్టుబడుల్లో బెటర్ రిజల్ట్స్ సాధించామని... ఈ 2026లోనూ అదే ఉత్సాహంతో పని చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రులకు, అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 14వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ ప్రాజెక్టులకు రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదం తెలిపింది. పరిశ్రమలు, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, ఇంధన రంగాల్లో వివిధ పెట్టుబడులను 14వ ఎస్ఐపీబీ సమావేశం ఆమోదించింది. 14వ ఎస్ఐపీబీ సమావేశంలో మొత్తంగా 14 సంస్థలకు చెందిన రూ.19,391 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. వీటి ద్వారా 11,753 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. దీంతో ఇప్పటి వరకు రూ.8,74,705 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించగా, 8,35,675 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఎస్ఐపీబీ సమావేశం ప్రారంభం కాగానే మంత్రులు, సీఎస్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025లో భారీ ఎత్తున పెట్టుబడులు వచ్చేలా చేయగలిగామని సీఎంతో చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."2025లో రాష్ట్రం కోసం అందరూ అద్భుతంగా పని చేశారు. గత ప్రభుత్వ పాలనలో పోయిన బ్రాండ్ ఇమేజ్ రాష్ట్రానికి తిరిగి వచ్చి పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయి. భారీ పరిశ్రమలు ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయి. గూగుల్, టాటా, జిందాల్, బిర్లా, అదానీ, రిలయన్స్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రముఖ సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టాయి. ఏ చిన్న పొరపాటుకు తావివ్వకుండా మంత్రులు, అధికారులు బాధ్యత తీసుకోవాలి."అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**ప్రజలపై భారాన్ని తగ్గించగలిగాం... సంతోషంగా ఉంది: సీఎం చంద్రబాబు..** "విద్యుత్ రంగంలో అద్భుతంగా పనిచేశాం. 13 పైసలు విద్యుత్ ఛార్జీలు తగ్గించాం. రూ.4500 కోట్ల ట్రూఅప్ ఛార్జీల భారాన్ని ప్రజలపై వేయకుండా ప్రభుత్వమే భరించాలని నిర్ణయించాం. విద్యుత్ కొనుగోళ్ల ధరలను కూడా తగ్గించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. 2029 నాటికి విద్యుత్ కొనుగోలు ధరను రూ. 3.70కు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడకుండా చూడడం నాకు చాలా సంతోషాన్నిచ్చింది. విద్యుత్ రంగంలో మనం చేసిన కృషి వల్లే డేటా సెంటర్లు వచ్చాయి. విద్యుత్ రంగంతోపాటు... వివిధ రంగాల్లో పెట్టుబడులు బాగా వచ్చాయి. దావోస్ సదస్సుకు వెళ్లాం ఏపీ బ్రాండ్ ప్రమోట్ చేయగలిగాం... విదేశీ కంపెనీలను ఆకర్షించగలిగాం. ఏపీకి గూగుల్ ఏఐ డేటా సెంటర్ తీసుకురావడానికి లోకేష్ కృషి చేశారు. స్పీడ్ ఇచ్చే కిక్ అద్భుతంగా ఉంటుంది... ఆ కిక్ కోసం అందరూ పని చేయాలి. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సులో ఫలితాలు రావాలనే లక్ష్యంతో పని చేయాలి."అని సీఎం సూచించారు.

**ఐ ల్యాండ్ టూరిజం అభివృద్ధిపై ఫోకస్..** "సూర్యలంక అత్యంత సురక్షితమైన బీచ్ ప్రాంతం. బీచ్ టూరిజంపై మాస్టర్ ప్లాన్ తయారు చేయండి. సూర్యలంక బీచ్ రిసార్ట్స్ బ్రాండింగ్ చేయండి. సూర్యలంక బీచ్ ఫ్రంట్ అభివృద్ధి చేయాలి. 15 కిలోమీటర్ల మేర క్లీన్ బీచ్ ఫ్రంట్ ఉండాలి. కాలుష్య రహిత ప్రాంతంగా సూర్యలంక బీచ్ ఫ్రంట్ ఉండాలి. సూర్యలంకతో పాటు సూళ్లూరు పేట వద్ద ఉన్న చిన్ని చిన్న ద్వీపాలను కూడా బీచ్ టూరిజం కింద అభివృద్ధి చేయవచ్చు. మాల్దీవ్స్ తరహాలో ఐ ల్యాండ్ టూరిజం తయారు చేసుకోవాలి. 25 వేల గదులు నిర్మించగలిగితే పర్యాటకుల్ని ఆకర్షించవచ్చు. టూరిజం కార్పోరేషన్ మరింత బలోపేతం కావాలి. సూర్యలంక ఏపీటీడీసీ రేటింగ్ పెరగాల్సిన అవసరం ఉంది. రాబోయే 15 ఏళ్లలో వెయ్యి కోట్ల ఆదాయం టూరిజం కార్పోరేషన్ కు వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. పాపికొండలు-పోలవరం ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసే అంశంపై దృష్టి పెట్టండి. కోనసీమ, పులికాట్, విశాఖ క్లస్టర్లు అత్యద్భుత పర్యాటక క్లస్టర్లుగా తయారవుతాయి. అనంతపురం నుంచి గండికోట వరకూ టూరిజం క్లస్టర్లలో కూడా పర్యాటకానికి అవకాశం ఉంది. తిమ్మమ్మ మర్రిమాను అతిపెద్ద మర్రిచెట్టు. గూగుల్ మ్యాపింగ్ చేయండి. ఈ చెట్టుకు 2 వేల ఏళ్ల చరిత్ర ఉంది. ఆవకాయ్ ఫెస్టివల్, ఫ్లెమింగో ఫెస్టివల్, గండికోట ఉత్సవాలు, విశాఖ అరకు ఉత్సవ్, సీ టూ స్కై, ఏపీ ట్రావెల్ మార్ట్ లను ఘనంగా నిర్వహించండి. విశాఖ, అమరావతికి హొటళ్లు, ఆస్పత్రులు విద్యా సంస్థలు వచ్చేలా చూడండి. ప్రతిష్టాత్మక విద్యా సంస్థలకు మాన్సాస్ ట్రస్ట్ తన భూములను విరాళంగా ఇచ్చేందుకు

- 2లో

# తీర ప్రాంత అడవుల రక్షణ ఆక్రమణల నిరోధంపై దృష్టి

● గ్రేట్ గ్రీన్ వాల్, 50 శాతం గ్రీన్ కవర్ ప్రాజెక్టుల పర్యవేక్షణకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ● నిర్దేశిత లక్ష్యలకు అనుగుణంగా పనుల్లో ఖచ్చితమైన పురోగతి కనబడాలి ● జనవరి నెలాఖరులోపు రూట్ మ్యాప్ సిద్ధం చేయాలి ● సచివాలయంలో అటవీశాఖతో సమీక్ష సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**అమరావతి, కలంకౌంటర్ :**తీర ప్రాంత అడవుల రక్షణ ఆక్రమణల నిరోధానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ.. గ్రేట్ గ్రీన్ వాల్, 50 శాతం గ్రీన్ కవర్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన ముందుకు తీసుకువెళ్లాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. జనవరి నెలాఖరులోపు అందుకు సంబంధించి ఒక రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని ఆదేశించారు. తీర ప్రాంతం వెంబడి ఉన్న మొక్కలకు భద్రత కల్పించడం, అటవీ భూములు ఆక్రమణలకు గురి కాకుండా చూసే బాధ్యతను తీర ప్రాంత నివాసిత సమాజాలకు అప్పగించాలని తెలిపారు. రాష్ట్రాన్ని 50 శాతం పచ్చదనంతో నింపడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనకు వ్యక్తిగతంగా నిర్దేశించిన లక్ష్యల్లో ఒకటని, ఈ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకువెళ్లాలని తెలిపారు. అనుబంధంగా ఉండే అన్ని ప్రభుత్వ శాఖలతో ఒక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్లాలన్నారు. మంగళవారం వెలగపూడి, సచివాలయం 2వ బ్లాక్ లోని క్యాంపు కార్యాలయంలో అటవీ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, 50 శాతం గ్రీన్ కవర్ ప్రాజెక్టుల పురోగతిపై చర్చించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "భారత దేశంలో సుదీర్ఘ తీర ప్రాంతం ఉన్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటి. సుమారు 974 కిలోమీటర్ల పొడవు ఉన్న తీర ప్రాంతాన్ని విపత్తుల నుంచి రక్షించడంతోపాటు రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తుంది. తీర ప్రాంతం మొత్తాన్ని 5 కిలోమీటర్ల వెడల్పు పచ్చదనంతో నింపేయాలి. ఆ పరిధిలో మడ, సరుగుడు, తాటిచెట్లు లాంటి మొక్కలతో నింపేసి తుపానులు లాంటి విపత్తుల నుంచి తీర ప్రాంతానికి, తీర ప్రాంతం వెంబడి ఉన్న ఆవాసాలకు రక్షణ కల్పించాలి. ఇప్పటికే మన కోస్తా తీరం వెంబడి 402 కిలోమీటర్ల పరిధిలో 500 మీటర్ల వెడల్పున అటవీ శాఖ మొక్కలు నాటి, వాటి సంరక్షణ చర్యలు చేపడుతోంది. మిగిలిన భూముల్లో కోస్టల్ రెగ్యులేటరీ జోన్ పరిధిలో ఉన్న భూ విస్తీర్ణం ఎంత? అందులో అటవీ శాఖ పరిధిలో ఎంత ఉంది? ప్రైవేటు సంస్థలు, వ్యక్తుల చేతులో ఉన్న భూమి ఎంత? అన్న అంశాలపై అధ్యయనం జరిపాలి. మూడు దశల్లో గ్రేట్ గ్రీన్ వాల్ గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టును మూడు దశల్లో ముందుకు తీసుకువెళ్లాలి. మొదటి దశలో కోస్తా ప్రాంతానికి ఆనుకుని ఉండే ప్రాంతం మొత్తం మొక్కలు పెంచాలి. మలి దశలో తీర ప్రాంతానికి ఆనుకుని ఉండే కాలువలు, రోడ్లు, డొంకల వెంబడి మొక్కలు నాటాలి. చివరి దశలో వ్యవసాయ భూముల్లో రైతులకు

- 4లో

# స్మార్ట్ వ్యవసాయంతో రైతు ఆదాయం పెంపు

● ప్రతి నీటి చుక్కను ఆదాయంగా మారుస్తాం ● స్మార్ట్ ఇరిగేషన్‌తో సుస్థిర వ్యవసాయం దిశగా ఆంధ్రప్రదేశ్ ● ఆటోమేషన్ మైక్రో ఇరిగేషన్‌తో దిగుబడులు పెంపే లక్ష్యం ● వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు




**అమరావతి,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగం సాంకేతికత, ఖచ్చితత్వం, స్థిరమైన అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారు తెలిపారు. మంగళవారం విజయవాడలోని గవర్నర్ పేట నందు గల సమగ్ర జలవనరుల నిర్వహణ రైతు శిక్షణ కేంద్రంలోని సమావేశ మందిరంలో రాష్ట్ర ఉద్యానశాఖ ఆధ్వర్యంలో సూక్ష్మ సాగునీటిలో ఆటోమేషన్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ నీటి వనరుల తగ్గుదల, వాతావరణ మార్పులు, సాగు వ్యయాల పెరుగుదల వంటి సవాళ్ల మధ్య రైతును కాపాడాలంటే వ్యవసాయాన్ని స్మార్ట్ వ్యవసాయంగా మార్చాల్సిన అవసరం ఉందని చెప్పారు. దేశానికి మార్గదర్శకమైన మైక్రో ఇరిగేషన్‌ను మరింత బలోపేతం చేస్తూ, "పర్ డ్రాప్ మోర్ క్రాప్" నుంచి "పర్ డ్రాప్ మోర్ రిటర్న్స్" దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. ఇకపై నీరు, ఎరువుల వినియోగం ఊహలపై కాకుండా సెన్సర్లు, డేటా, ఆటోమేషన్ ఆధారంగా జరగడంతో 20-30 శాతం నీటి ఆదా, కార్మిక వ్యయాల తగ్గింపు, దిగుబడి,నాణ్యత పెరుగుదల సాధ్యమవుతాయని చెప్పారు. ఉద్యాన, తోట, షేడ్ నెట్, గ్రీన్ హౌస్ మరియు అధిక విలువైన పంటలకు ఈ పథకం అత్యంత ఉపయోగకరమని వివరించారు. PMKSY కింద హెక్టారుకు 40,000 వరకు మద్దతుతో రాష్ట్రవ్యాప్తంగా అమలు జరుగుతోందని తెలిపారు. చిన్న, సన్నకారు మరియు SC/ST రైతులకు 55 , ఇతర రైతులకు 45 సబ్సిడీ అందిస్తూ, ఇప్పటికే ఉన్న డ్రిప్‌లలోనూ ఆటోమేషన్ అమర్చుకునే వీలుందని చెప్పారు. ఎంపానెల్ చేసిన కంపెనీల ద్వారానే పారదర్శక అమలు, స్థిర ధరలు, అధికారి తనిఖీ అనంతరమే చెల్లింపులు, ప్రతి భాగంపై APMIP ముద్ర తప్పనిసరిగా ఉంటుందని పేర్కొన్నారు. వారంటీ, సర్వీస్ సపోర్ట్, త్వరితగతిన ఫిర్యాదు పరిష్కారం కల్పిస్తూ రైతును ఎప్పుడూ భరోసాగా నిలబెడతామని స్పష్టం చేశారు. నీటి, విద్యుత్, ఎరువుల ఖర్చులు తగ్గి, దిగుబడులు పెరిగి, రైతు ఆదాయం స్థిరపడేలా ఆటోమేషన్ ఆధారిత మైక్రో ఇరిగేషన్ వ్యవసాయ సంస్కరణగా నిలుస్తుంది. స్మార్ట్ వ్యవసాయంతో ఆంధ్రప్రదేశ్‌ను దేశానికి ఆదర్శంగా నిలబెడదామని మంత్రి అచ్చెన్నాయుడు గారు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, ఉద్యాన శాఖ డైరెక్టర్ కె.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.






## సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారిని దర్శించుకున్న పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ





**మోపిదేవి,కలంకౌంటర్ :** మోపిదేవి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఓ.ఎస్.డీ, రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆలయ వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలకగా తొలుత కృష్ణ తేజ స్వామి వారి నాగపటలో పాలు పోసి మూలవిరాట్ అయిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.అనంతరం ఆయనకు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు స్వామివారి చిత్ర పటాన్ని, ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ముప్పిరిశెట్టి హరనాథ్, దేవస్థానం సూపరింటెండెంట్ అచ్యుత మధుసూధనరావు, ఆలయ ప్రధాన అర్చకులు బుద్ధు పవన్ కుమార్ శర్మ, బుద్ధ సతీష్ శర్మ పంచాయతీరాజ్ శాఖ అధికారులు, దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా ఫ్లెక్సీల ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు - కొండపి సిఐ సోమశేఖర్



**కొండేపి,కలంకౌంటర్ :** కొండేపి సర్కిల్ పరిధిలోని కొండేపి మండలం,పొన్నలూరు మండలం, మర్రిపూడి మండల గ్రామాల్లో, బహిరంగ ప్రదేశాల్లో ఫ్లెక్సీల ఏర్పాటుకు సంబంధించి ప్రజలకు కొండపిసిఐ సోమశేఖర్ పలు సూచనలు చేశారు. ముఖ్యమైన సూచనలు: అనుమతి తప్పనిసరి : గ్రామాల్లో ఎటువంటి ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయాలన్నా సంబంధిత గ్రామ పంచాయతీ లేదా ఎంపిడిఓ ఽ పోలీస్ అధికారుల నుండి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. చట్టపరమైన చర్యలు: ముందస్తు అనుమతి లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం చట్టరీత్యా నేరం. ఒకవేళ అక్రమంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల వల్ల గ్రామాల్లో ఉద్రిక్తతలు ఏర్పడినా లేదా లా అండ్ ఆర్డర్ (శాంతిభద్రతల) సమస్యలు తలెత్తినా, వాటిని ఏర్పాటు చేసిన వ్యక్తులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. భద్రతా ఏర్పాట్లు : ఒకవేళ అనుమతి పొంది ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినప్పటికీ, వాటి రక్షణ బాధ్యత ఏర్పాటు చేసిన వారికే ఉంటుంది. ఫ్లెక్సీల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు, అవసరమైన చోట్ల స్వంత ఖర్చులతో సీసీ_మెరాలను (జజ ఝఎవతీఝం) ఏర్పాటు చేసుకోవాలని సూచించడమైనది. సామాజిక బాధ్యత : గ్రామాల్లో శాంతి సామరస్యాలకు విఘాతం కలిగించేలా, ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా ఉండే ఫ్లెక్సీలను ప్రదర్శించకూడదు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణాన్ని కాపాడడంలో ప్రజలందరూ సహకరించాలని సీఐ కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన ప్రభుత్వ చీఫ్ విప్






**వినుకొండ,కలంకౌంటర్ :** ప్రజలకు నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ చీఫ్ విప్ జి.వి. ఆంజనేయులు తెలిపారు. శావల్యాపురం గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, మందుల లభ్యత, పరిశుభ్రత తదితర అంశాలను సవివరంగా పరిశీలించారు. రోగులకు మెరుగైన వైద్యం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని, బాధ్యతతో విధులు నిర్వహించాలని వైద్య సిబ్బందికి స్పష్టమైన సూచనలు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం మరింత పెరగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ చేపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మ్మన మల్లికార్జున రావు , మండల నాయకులు పాల్గొన్నారు.

# టీమ్ వర్క్... బెటర్ రిజల్ట్స్... ఇవే అభివృద్ధి మంత్రం

● 14వ ఎస్ఐపీబీ సమావేశంలో సీఎం చంద్రబాబు

సిద్ధంగా ఉంది. ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయండి.” అని సీఎం చెప్పారు.

**ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లతో రైతులకు మేలు..** “మరిన్ని ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు తిరుపతి ప్రాంతానికి రావాల్సి ఉంది. అప్పుడే రైతులకు ప్రయోజనం కలుగుతుంది. వివిధ రకాల వెరైటీలు, ఫుడ్ ప్రాసెసింగ్ ఉత్పత్తులు గ్లోబల్ మార్కెట్లకు వెళ్లాలి. వాల్యూ అడిషన్ జరిగితేనే రైతులకు గరిష్ట ప్రయోజనం దక్కుతుంది. ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థలతో సమావేశం ఏర్పాటు చేయండి. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఏపీ ఛాంపియన్ కావాలి. ప్రస్తుతం రైతులు ఉద్యాన పంటల వైపు మొగ్గు చూపుతున్నారు. భవిష్యత్తులో ఉద్యాన ఉత్పత్తులు పెద్ద ఎత్తున పండే అవకాశం ఉంది. దానికి అనుగుణంగా ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు కావాలి. పాలసీల అమలు విషయంలో ఎలాంటి డీవియేషన్ ఉండేందుకు వీల్లేదు. అందరికీ సమానంగా అవకాశాలు అందాలి. పాలసీ నిబంధనల్లో ఎలాంటి మినహాయింపులూ ఉండకూడదు. కొప్పర్తి ఎలక్ట్రానిక్స్ క్లస్టర్ సమీపంలో మరింత భూమిని పరిశ్రమల కోసం సిద్ధం చేయండి. ఎంప్లాయిమెంట్ పోర్టల్ కూడా త్వరలోనే అందుబాటులోకి రావాలి. స్పేస్ సిటీ కోసం కనీసం 5 వేల ఎకరాలు అవసరం అవుతాయి. మాకవరపాలెం వద్ద ఫుడ్ పార్క్ సహా అల్యూమినియం డౌన్ స్ట్రీమ్ పరిశ్రమలు వచ్చేలా చూడండి. దీని కోసం ఇండస్ట్రియల్ పార్క్ సిద్ధం చేయండి.”అని ముఖ్యమంత్రి వివరించారు. ఎస్ఐపీబీ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏపీ ఐటీ ఇన్ఫ్రా పోర్టల్ ను ప్రారంభించారు. 14వ ఎస్ఐపీబీ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవి, అనగాని సత్యప్రసాద్, నారాయణ, టీజీ భరత్, కందులు దుర్గేష్, బీసీ జనార్దన్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్, సీఎస్ విజయానంద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

**పెట్టుబడుల వివరాలివే...:** 14వ ఎస్ఐపీబీ సమావేశంలో 14 సంస్థలకు చెందిన రూ. 19,391 కోట్ల పెట్టుబడులు, 11,753 ఉద్యోగ అవకాశాలకు ఆమోదం లభించింది. ఆమోదించిన పెట్టుబడులు, ఉద్యోగాల వివరాలివే... ఆర్ణ కోస్టల్ రిసార్ట్స్-బాపట్ల జిల్లా-రూ. 187.58 కోట్లు-250 ఉద్యోగాలు సైవెన్, యూనిఫై కన్సార్షియం-బాపట్ల జిల్లా-రూ. 183.87 కోట్లు-196 ఉద్యోగాలు శుభం, ఇంద్రనీర్ కన్సార్షియం-బాపట్ల జిల్లా-రూ. 64.44 కోట్లు-100 ఉద్యోగాలు ఇస్కాన్-సత్యసాయి జిల్లా-రూ. 425.20 కోట్లు-1035 ఉద్యోగాలు సంఘం మిల్క్ ప్రొడ్యూసర్స్-అనంత జిల్లా -రూ. 200.82 కోట్లు-245 ఉద్యోగాలు నవ ఫుడ్ సెంటర్-తిరుపతి జిల్లా- రూ. 44.42 కోట్లు-500 ఉద్యోగాలు వెబ్ సోల్ రెన్యూవబుల్-నాయుడుపేట-రూ. 3538 కోట్లు-1980 ఉద్యోగాలు టాటా పవర్-నెల్లూరు జిల్లా-రూ. 6675 కోట్లు-1000 ఉద్యోగాలు రామ్ కో సిమెంట్స్- నంద్యాల జిల్లా-రూ. 1500 కోట్లు-300 ఉద్యోగాలు షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ - కడప జిల్లా-రూ. 5571 కోట్లు-5000 ఉద్యోగాలు ఎథిరియల్ ఎక్స్ ప్లోరేషన్ గిల్డ్-తిరుపతి జిల్లా-రూ. 578 కోట్లు-382 ఉద్యోగాలు పయనీర్ క్లీన్ యాంప్స్-చిత్తూరు జిల్లా-రూ. 159 కోట్లు-600 ఉద్యోగాలు రాధికా వెజిటబుల్స్ ఆయిల్స్ -విజయనగరం జిల్లా-రూ. 234 కోట్లు-165 ఉద్యోగాలు రిలయెన్స్ కన్స్యూమర్స్-అనకాపల్లి జిల్లా- రూ. 30 కోట్లు.

## రాష్ట్ర సచివాలయంలో హెూం మంత్రి అనితను కలిసిన సునీతా కృష్ణన్





**అమరావతి,కలంకౌంటర్ :** మహిళల రక్షణ కోసం ప్రజ్వల ఫౌండేషన్ ద్వారా అలుపెరగని పోరాటం చేస్తున్న ప్రముఖ సామాజిక కార్యకర్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత సునీతా కృష్ణన్ రాష్ట్ర సచివాలయంలో హెూం మంత్రి వంగలపూడి అనితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో మహిళల భద్రతకు సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా మహిళల రక్షణను మరింత బలోపేతం చేయడానికి పోలీస్ స్టేషన్లలో సెక్సువల్ అఫెండర్స్ రిజిస్ట్రీలను ఏర్పాటు చేయడం, లైంగిక దాడుల బాధితుల కోసం వన్ స్టాప్ క్రైసిస్ సెంటర్లను ఏర్పాటు చేయడం వంటి అంశాలపై ప్రధానంగా చర్చ జరిగింది. రాష్ట్రంలో మహిళల భద్రత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సునీతా కృష్ణన్ ఈ సందర్భంగా ప్రశంసించారు. మహిళల రక్షణలో ప్రభుత్వం చూపుతున్న నిబద్ధత అభినందనీయమని తెలిపారు. సునీతా కృష్ణన్ సూచనలు, ఆలోచనలను పరిగణనలోకి తీసుకుని రాష్ట్రంలో మహిళల రక్షణకు మరిన్ని చర్యలు చేపడతామని హెూం మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. అలాగే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని ఆమె తెలిపారు.

## ఐ వి ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గా చక్కా కేశవరావు



**ఒంగోలు,కలంకౌంటర్ :** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గా ప్రకాశం జిల్లా కందుకూరు కు చెందిన చెక్కా వెంకట కేశవరావు ని రాష్ట్ర అధ్యక్షులు కోనా శ్రీనివాసరావు నియమించారు.

## ఐ వి ఎఫ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ గా పల్లపోతు



**ఒంగోలు,కలంకౌంటర్ :** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర కో ఆర్డినేటర్ గా రాష్ట్ర ఆర్యవైశ్య ప్రముఖులు ప్రకాశం జిల్లా కు చెందిన పల్లపోతు వెంకటేశ్వర్లు ని రాష్ట్ర అధ్యక్షులు కోన శ్రీనివాసరావు నియమించారు.

# ఎన్టీఆర్, చంద్రబాబు నాయకత్వం లోనే కరువు సీమ సస్యశ్యామల రత్నాల సీమగా మారింది

### -రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు

**అమరావతి, కలంకౌంటర్ :** దార్శనికుడైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు మరియు స్వర్గీయ ఎన్టీఆర్ రాష్ట్ర ముఖ్యమంత్రులుగా పని చేస్తున్న కాలంలోనే రాయలసీమకు జీవనాడిలా ఉన్న ప్రతి నీటి వనరుకీ పునాది వేయడం జరిగిందని తద్వారా కరువు సీమ సస్యశ్యామల రత్నాల సీమగా మారిందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతానికి సాగునీటి రూపంలో కృష్ణా జలాలను తీసుకురావడం ద్వారా శాశ్వత పరిష్కారాన్ని చూపిన నాయకుడు శ్రీ నందమూరి తారకరామారావు అన్నారు. 1983లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆయన రాయలసీమ కరువును నివారించేందుకు సాగునీటి ప్రాజెక్టుల ద్వారానే శాశ్వత పరిష్కారం సాధ్యమని గుర్తించి, దూరదృష్టితో తెలుగు గంగ, హంద్రీఉనివా, గాలేరుఉనగరి, వెలుగోడు బ్యాలెన్సర్, గోరకల్లు, అవుకు, గండికోట వంటి అనేక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారన్నారు. ఆ మార్గంలోనే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టులను విస్తరించి, రాయలసీమ సాగునీటి కలను సాకారం చేసే దిశగా అహర్నిశలు కృషి చేశారన్నారు. నేడు రాయలసీమలో ఏ ప్రాజెక్ట్ , రిజర్వాయర్ పేరు పలికినా ప్రజలకు గుర్తుకువచ్చేది ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు అన్నారు. రాయలసీమకు జీవనాడిలా మారిన ప్రతి నీటి వనరుకీ వీరిద్దరి ప్రణాళిక, పట్టుదల, పరిపాలనా దక్షతే పునాది అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సాగునీటి ప్రాజెక్టులపై చూపిన ప్రత్యేక శ్రద్ధ కారణంగా రాయలసీమలోని జలాశయాలు, చెరువులు అన్నీ జలకళతో ఉట్టిపడుతున్నాయన్నారు. రాయలసీమలోని 17 ప్రధాన రిజర్వాయర్లలో 86% , మధ్యస్థాయి రిజర్వాయర్లలో 67%, మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల్లో 53% నీరు నిల్వగా ఉందన్నారు. మొత్తం రాయలసీమ నీటి నిల్వ సామర్థ్యం 464 టీఎంసీలు కాగా, వాటిలో 366 టీఎంసీలు (79%) ప్రస్తుతం నిండుగా ఉన్నాయన్నారు. ఇది కూటమి ప్రభుత్వం తీసుకున్న సమర్థ నీటి నిర్వహణ చర్యలకు ప్రత్యక్ష నిదర్శనమన్నారు. హంద్రీ ఉనివా ప్రాజెక్ట్, రాయలసీమకు జీవనాడిగా పరిగణించదగ్గదని, 2019 నాటికే 3850 క్యూసెక్కుల సామర్థ్యం గల పంపులు సిద్ధంగా ఉన్నప్పటికీ, గత ప్రభుత్వ పాలనలో ఆ పంపులను వినియోగించక పోవడం వల్ల రాయలసీమ రైతులపై ద్రోహం చేయడం జరిగిందన్నారు. గత ఐదు సంవత్సరాల పాలనలో హంద్రీఉనివాకు కేవలం రూ.514 కోట్లు మాత్రమే ఖర్చు చేయగా, ప్రస్తుతం చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కేవలం ఒక సంవత్సరంలోనే రూ.3880 కోట్లు ఖర్చు చేసిందన్నారు. అదేవిధంగా, కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరన్నర కాలంలో రూ.3145 కోట్లు అదనంగా వెచ్చించి కృష్ణమ్మ నీరు కుప్పం బ్రాంచ్_నాల్ చివరి మైలు వరకు, అలాగే మడకసిర బ్రాంచ్_నాల్ (490 కి.మీ) వరకు ప్రవహించేలా చేసి, రాయలసీమ రైతుల కలలను నెరవేర్చడం జరిగిందన్నారు. అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, గోరకల్లు రిజర్వాయర్, అవుకు రిజర్వాయర్ వంటి ప్రాజెక్టులు గత ప్రభుత్వ పాలనలో నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. కానీ కూటమి ప్రభుత్వం వీటిని పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టి గోరకల్లు రిజర్వాయర్‌కు రూ.58.50 కోట్లు, అవుకు రిజర్వాయర్‌కు రూ.4.5 కోట్లు, అలగనూరుకి రూ.36 కోట్లు, తుంగభద్ర ప్రాజెక్ట్ మరమ్మతులకు రూ.54.42 కోట్లు మరియు శ్రీశైలం ప్లంజ్‌పూల్ మరమ్మతులకు రూ.203 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో పింఛ ప్రాజెక్ట్ కొట్టుకుపోయి, దాని ప్రభావంతో అన్నమయ్య ప్రాజెక్ట్ విరిగి 39 మంది ప్రాణాలు కోల్పోయినప్పుడు, అప్పటి ముఖ్యమంత్రి అక్కడికి వెళ్లి బాధితులను పరామర్శించలేకపోయారన్నారు. కానీ అధికారంలో లేని చంద్రబాబు నాయుడు స్వయంగా అక్కడికి వెళ్లి



ప్రజలకు ధైర్యం చెప్పారని, ఇదే ప్రజానాయకత్వం అన్నారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల భద్రతా పరిరక్షణ దిశగా కూటమి ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపట్టిందని, తుంగభద్ర ప్రాజెక్టు గేటు కొట్టుకుపోయినప్పుడు కేవలం ఐదు రోజుల్లో కొత్త స్టాప్‌లాక్ గేట్ అమర్చడం, శ్రీశైలం ప్రాజెక్ట్ ప్లంజ్‌పూల్ మరమ్మతులకు రూ.203 కోట్లు కేటాయించడం అనేది తమ ప్రభుత్వం చురుకుదనం, బాధ్యతాయుత పరిపాలనకు సంకేతాలు అన్నారు. ఈ విధంగా రాయలసీమలోని ప్రతి సాగునీటి ప్రాజెక్ట్, రిజర్వాయర్ పునరుద్ధరించబడుచున్నాయని, చెరువులు, ట్యాంకులు నిండిపోతున్నాయన్నారు. రైతులు రెండో పంట కూడా సాగు చేయగలుగుతున్నాం న్నారు. ఒకప్పుడు కరువు సీమగా పేరుపొందిన రాయలసీమ, ఈరోజు సస్యశ్యామల రత్నాల సీమగా మారే మార్గంలో ఉందన్నారు. గత ప్రభుత్వ ఐదు సంవత్సరాల పాలనలో నిర్లక్ష్యని గురైన అన్ని ప్రాజెక్టులకు కూటమి ప్రభుత్వం కేవలం ఒక సంవత్సరంలోనే వేల కోట్ల పెట్టుబడులు పెట్టి, ప్రాజెక్టుల పునరుజ్జీవనానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఇది రాయలసీమ రైతుల జీవితాల్లో నీటి రూపంలో పునర్జీవాన్ని నింపిన చారిత్రాత్మక మార్పుగా నిలిచిందన్నారు.

**రాయలసీమ ఎత్తిపోతల పథకం పై అసత్య ప్రచారాన్ని ప్రజలు నమ్మరు..** రాయలసీమ ఎత్తిపోతల పథకం పై ప్రధాన ప్రతిపక్ష పార్టీ ప్రతినిధులు చేస్తున్న అసత్య ప్రచారాంలో ఏమాత్రం పసలేదని, వారి తప్పుడు ప్రచారాన్ని ప్రజలు ఎవరూ నమ్మరని మంత్రి పేర్కొన్నారు. ఆ పథకానికి సంబందించిన వాస్తవాలను ఆయన తెలియజేస్తూ శ్రీశైలం రిజర్వాయర్ నుంచి ఇప్పటికే 841 అడుగుల స్థాయివరకు గ్రావిటీ పద్ధతిలో ఒక్క రూపాయి ఖర్చు లేకుండా, ఎటువంటి లిఫ్టింగ్ అవసరం లేకుండా నీరు రాయలసీమకు వస్తోందన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో 2020లో ప్రతిపాదించిన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ మాత్రం 800 అడుగుల స్థాయి నుంచి మాత్రమే నీటిని లిఫ్ట్ చేసే విధంగా రూపుదిద్దుకుందన్నారు. ఆ స్థాయిలో లభించే నీటి పరిమాణం కేవలం 34 టీఎంసీలు మాత్రమేనని, అందులోనూ కృష్ణా నది బోర్డు కేటాయించిన వాటా ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు దక్కేది 66% అంటే కేవలం 22 టీఎంసీలు మాత్రమే అని ఆయన తెలిపారు. ఈ నీటిని కూడా ఇప్పటికే ఉన్న మాల్యాల (834 ఫీట్) మరియు ముచ్చుమర్రి లిఫ్టుల ద్వారా లభ్యమయ్యే నీటి సామర్థ్యంతోనే రాయలసీమకు అందించడం జరుగుతోందన్నారు. కాబట్టి రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ ద్వారా అదనంగా నీటి లబ్ధి పెద్దగా ఏమీ ఉండబోదన్నారు. ఈ ప్రాజెక్టుకు 2020లో రూ.3,850 కోట్ల పరిపాలన అనుమతి ఇచ్చి, ఎటువంటి డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (DPR) లేకుండా, ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ (జజ) లేకుండా గత ప్రభుత్వం పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఫలితంగా 2020 మే 20న నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (NGT) పనులు నిలిపివేయమని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. 2024 మార్చిలో NGT తిరిగి రూ.2.65 కోట్ల జరిమానా విధించిందన్నారు. ఇదంతా గత ప్రభుత్వ హయాంలోనే జరిగిందన్నారు. ఈ



ప్రాజెక్టుకి సంబంధించిన పనుల పేరుతో రూ.990 కోట్లు ఖర్చుచేసినట్లు రికార్డులు ఉన్నాయని, ఇందులో సివిల్ పనుల కోసం రూ.390 కోట్లు, మెకానికల్ పనుల కోసం రూ.283 కోట్లు, బ్యాంకు వడ్డీగా రూ.134 కోట్లు, ఇతర ఖర్చుల పేరుతో రూ.183 కోట్లు వినియోగించడం జరిగిందన్నారు. కానీ ఒక్క చుక్క నీరు కూడా రాయలసీమకు రాలేదన్నారు. అదే విధంగా గత ప్రభుత్వ హయాంలో జీఎన్ఎస్ఎస్-టు-హెచ్ఎన్ఎస్ఎస్ లింక్ ప్రాజెక్ట్ (రూ.5,036 కోట్లు) పేరుతో భూసేకరణ లేకుండా, పర్యావరణ అనుమతులు లేకుండా మట్టి పనులు మాత్రమే చేసి కోట్ల రూపాయలను దుర్వినియోగం చేయడం జరిగిందన్నారు. ఎక్కడ సాఫ్ట్ సోయిల్ ఉందో అక్కడే పనులు చేసి రూ.1067.74 కోట్ల విలువైన బిల్లులను క్లియర్ చేయించుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వ హయాంలో ముదివేడు రిజర్వాయర్ (అంచనా ?500 కోట్లు, ఖర్చు రూ.167.97 కోట్లు), నేటిగుంటపల్లి రిజర్వాయర్ (అంచనా రూ.571 కోట్లు, ఖర్చు రూ.494 కోట్లు) మరియు ఆవులపల్లి రిజర్వాయర్ (అంచనా రూ.482 కోట్లు, ఖర్చు రూ.28 కోట్లు) అనే మూడు కొత్త రిజర్వాయర్ల నిర్మాణ పనులను పర్యావరణ అనుమతులు లేకుండా చేపట్టడం జరిగిందన్నారు. ఈ మూడు రిజర్వాయర్ల పనులకు సుమారు రూ.700 కోట్ల ఖర్చు పెట్టి, అనుమతులు లేకపోవడంతో NGT రూ.100 కోట్ల జరిమానా విధించిందన్నారు. భూసేకరణలో రైతులకు ఒక్క రూపాయి పరిహారం ఇవ్వకుండా భూములు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ విధంగా గత ఐదు సంవత్సరాల్లో రాయలసీమ అభివృద్ధి పేరుతో వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని లూటీ చేయడం జరిగిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హంద్రీనివా, గోరకల్లు, అవుకు, అలగనూరు, శ్రీశైలం, తుంగభద్ర వంటి ప్రధాన ప్రాజెక్టులకు పునరుద్ధరణ చర్యలు చేపట్టి, భద్రతా పనుల కోసం రూ.3880 కోట్లు హంద్రీనివాకు, రూ.203 కోట్లు శ్రీశైలంకు, రూ.55 కోట్లు గోరకల్లు రిజర్వాయర్‌కి, రూ.36 కోట్లు అలగనూరుకు మరియు రూ.54 కోట్లు తుంగభద్ర మరమ్మతులకు కేటాయించడం జరిగిందన్నారు. అదనంగా పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ వద్ద లైనింగ్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, వీటి ద్వారా నీటి రవాణా సామర్థ్యం రెండింతలు పెరిగి, వరద కాలంలో సముద్రంలో కలిసిపోయే కృష్ణా నీటిని రాయలసీమ రిజర్వాయర్లలో నిల్వ చేయగలుగుతామన్నారు. అలాగే గోదావరి వరద జలాల (ప్రతీ సంవత్సరం 3,000ఉ4,000 టీఎంసీలు) వినియోగానికి పోలవరంఉబొల్లాపల్లిఉకృష్ణ లింక్ ప్రణాళికపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. బొల్లాపల్లి రిజర్వాయర్ (178 టీఎంసీ సామర్థ్యం) ద్వారా రాయలసీమ, బనకచర్ల, నల్లమలసాగర్ ప్రాంతాలకు నీరు అందించాలన్నది ప్రభుత్వ దృక్పథం అన్నారు. ఈ సమావేశంలో జలవనరుల శాఖ సలహాదారులు ఎం.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా బారిన గర్ల్ చైల్డ్ పడకూడదన్నదే లక్ష్యం

● ఆడబిడ్డల భద్రతకు పూర్తి హామీ ఇచ్చేలా కట్టుదిట్టమైన నివారణ చర్యలు ● మానవ అక్రమ రవాణా పై సమస్యలు రాకముందే నివారణే ప్రభుత్వ ధ్యేయం ● మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ఏ. సూర్యకుమారి







**విజయవాడ, కలంకౌంటర్ :** సమస్యలు ఉద్భవించిన తరువాత వాటికి పరిష్కారాలు వెతకడం కంటే, అవి తలెత్తకముందే కట్టుదిట్టమైన నివారణ చర్యలను అధికారులు సమర్థవంతంగా అమలు చేస్తే అనుకూల ఫలితాలు ఉంటాయని మహిళాభివృద్ధి శిశు సంక్షమ శాఖ కార్యదర్శి ఏ. సూర్యకుమారి తెలిపారు. స్థానిక బందరు రోడ్డు బెంజ్ సర్కిల్ సమీపంలోని జేడ్ సూట్స్ హెూటల్ లో మంగళవారం మహిళాభివృద్ధి శిశు సంక్షమ శాఖ ఆధ్వర్యంలో ప్రాంతీయ స్థాయిలో బాలికల సంరక్షణ మరియు మానవ అక్రమ రవాణా నిరోధం పై శిక్షకులకు శిక్షణ (Regional Level Training of Trainers (TOT) on Presentation of Human Traf-fecking and Girl Child Safety) అనే అంశం మీద శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఏ. సూర్య కుమారి హాజరై మాట్లాడుతూ.. బాలల రక్షణ, మహిళా సాధికారత కోసం మహిళలు, గర్ల్ చైల్డ్స్ కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టడంతోపాటు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ పథకాల సమన్వయానికి ప్రతి జిల్లాలో డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ (ఐవీజ) ను నోడల్ అధికారిగా నియమించినట్లు వెల్లడించారు. యువకుల కోసం 'యువ', బాలికల కోసం 'సఖి' గ్రూపులను ఏర్పాటు చేసి, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 23 లక్షల మంది పిల్లలకు గ్రూపులుగా చేశామన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, రెసిడెన్షియల్ సంస్థలు, బడి బయట పిల్లలతో సహా 100 శాతం కవరేజ్ సాధించడమే లక్ష్యమని చేస్తామన్నారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తూ, వారి గౌరవాన్ని మానవ అక్రమ రవాణా దోచుకుంటుందన్నారు. కుటుంబ వ్యవస్థలో వస్తున్న మార్పులు, సోషల్ మీడియా ప్రభావం వల్ల యువత తప్పుదారిలోకి వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు, పిల్లల భద్రతకు టోల్ ఫ్రీ నంబర్ 112, వన్-స్టాప్ సెంటర్స్ ద్వారా అత్యవసర సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సమస్యలు వచ్చిన తర్వాత కాకుండా, ముందస్తు నివారణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని, బాలల భద్రత, మహిళా సాధికారతలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అధికారులకు కార్యదర్శి ఏ. సూర్యకుమారి తెలియజేశారు. సునీతా కృష్ణన్ మాట్లాడుతూ... ట్రాఫికింగ్ విముక్తి, నివారణా కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ సామాజిక కార్యకర్త సునీతా కృష్ణన్ మానవ అక్రమ రవాణా బాధితుల దయనీయ పరిస్థితిని వివరించారు. సాంకేతికతకు ప్రతి ఒక్కరూ బాధితులుగానే ఉంటున్నారని, అక్రమ రవాణాలో చిక్కుకున్న అమ్మాయిలలో 25ఉ30 శాతం మంది హెచ్ఐవి బారిన పడుతున్నారని, వారు తీవ్ర శారీరక, మానసిక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులను తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావడం ఎంతో క్లిష్టమని, షెల్టర్ హెూమ్స్ అనుభవాలే ఇందుకు నిదర్శనమని తెలిపారు. మానవ అక్రమ రవాణాను అరికట్టడమే కాకుండా, అసలు జరగకుండా ముందస్తు నివారణ (ౄతీవజవత్ఱశీఅ) అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఏటా సుమారు 30 లక్షల మంది అక్రమ రవాణాకు గురవుతుండగా, అందులో 45 శాతం మంది పిల్లలేనని తెలిపారు. వేశ్యావృత్తి మాత్రమే కాకుండా బాల కార్మికులు, అక్రమ దత్తతలు, అవయవ వ్యాపారం కోసం కూడా మహిళలు, పిల్లలు అక్రమ రవాణాకు గురవుతున్నారన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2003లోనే దేశంలో తొలిసారిగా అక్రమ రవాణా నిరోధక పాలసీని అమలు చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అందుతున్న సహకారాన్ని అభినందించారు. కార్యక్రమంలో మిషన్ వాత్సల్య జాయింట్ డైరెక్టర్ ఎం. శిరీషా, మిషన్ శక్తి జాయింట్ డైరెక్టర్ (ఇన్ చార్జ్) ఎస్. నాగ శైలజ, జాయింట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎస్. సునంద, అసిస్టెంట్ డైరెక్టర్ పి. లావణ్య, ఎన్టీఆర్ జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షమ శాఖ పీడీ షేక్ రుక్సానా సుల్తానా బేగం, నోడల్ ఆఫీసర్ సాయి శైలజ, ప్రజ్వల జూనియర్ డైరెక్టర్ మహ్మద్ అలీ, తదితరలు పాల్గొన్నారు.

# కాణిపాక వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఇంటూరి కుటుంబ సభ్యులు





**కందుకూరు,కలంకౌంటర్ :** చిత్తూరు జిల్లా కాణిపాకంలో శ్రీ వరసిద్ధి వినాయక స్వామిని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు,మంగళవారం తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఎమ్మెల్యే సతీమణి సౌజన్య, కుమారులు అవినాష్, సందీప్ లు స్వామివారి సేవలో పాల్గొన్నారు. దర్శనం అనంతరం ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ఆలయ పండితులు ఆశీర్వాదాలు అందజేశారు. తీర్థ ప్రసాదాలతో పాటు స్వామివారి చిత్రపటాన్ని ఆలయ అధికారులు అందించారు.కందుకూరు నియోజకవర్గంలో చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమం విజయవంతంగా కొనసాగాలని, ఈ నూతన సంవత్సరంలో ప్రజలకు మేలు జరగాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గణనాథుని ప్రార్థించారు.

# రహదారి భద్రత బ్యానర్ ఆవిష్కరించిన సబ్ కలెక్టర్ హిమవంశి




**కందుకూరు,కలంకౌంటర్ :** 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా కందుకూరి సబ్ కలెక్టర్ దామెర హిమవంశి చేతులు మీదుగా జాతీయ భద్రత మాసోత్సవాల బ్యానర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టివి నాగలక్ష్మ మాట్లాడుతూ2026 సంవత్సరం జాతీయ రహదారి భద్రత మహెూత్సవాల స్లోగన్ ను శిక్షణతో భద్రత- సాంకేతికత ద్వారా పరివర్తనగా కేంద్ర ప్రభుత్వం నామకరణం చేశారని ఆమె తెలిపారు. ఈ జాతీయ రహదారి భద్రత మాసరోత్సవాలు ఈనెల 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు జరుగుతాయని ఆర్టీవో నాగలక్ష్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఎంబీఐ జే అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# రైతులకు రాజముద్రతో కూడిన పాసు పుస్తకాలు అందజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ...





**గోకవరం,కలంకౌంటర్ :** మీ సొంత భూమి పాస్ బుక్ పై ఎవరో ఫోటో లేకుండా మీ ఫోటో తో అది కూడా రాజముద్రతో కూటమి ప్రభుత్వం రైతుకు సర్వహక్కులతో అందిస్తుందని ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం రంప ఎర్రంపాలెం గ్రామంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా రాజముద్ర తో కూడిన పట్టా పాసు బుక్కులను రైతులకు పంపిణీ చేశారు.భూ రికార్డుల ట్యాపరింగ్ ఒకరు భూమి మరొకరి పేరున రిజిస్ట్రేషన్ చేసుకోవడం వంటి అక్రమాలకు తావు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు ప్రభుత్వం పంపిణీ చేస్తుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. అనంతరం కూటమి ఆయన మాట్లాడుతూ పట్టాదార్ పాస్ పుస్తకాలపై రాజకీయ నాయకులు ఫోటోలు ఉండకూడదని ఉద్దేశంతో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అధికార రాజముద్రతో కొత్త పాస్ పుస్తకాలు ముద్రించిందని అన్నారు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఈ పాస్ పుస్తకాలపై ఉన్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి భూమి వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. రైతులు పట్టాదార్ పాస్ పుస్తకాల కోసం తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పని లేకుండా సమీపంలోని గ్రామ వార్డు సచివాలయంలో పొందవచ్చని అన్నారు అనంతరం రైతులకు పాస్ పుస్తకాలు అందజేశారు. తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ అడపా భరత్ కుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్ ఉంగరాల రాము, జగ్గంపేట మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జనపరెడ్డి బాబు, తాసిల్దార్ రామకృష్ణ , ఎంపీడీవో గోవింద్, మండల కన్వీనర్ పిల్లా అర్జున సారథి, గ్రామ సర్పంచ్ బాదంపూడి హర్షిత ప్రకాష్, మండల ప్రధాన కార్యదర్శి గునిపే భరత్, బిజెపి మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్నదొర ,ఉంగరాల గణేష్, నారా ప్రసాద్,సత్యం పెద్దబ్బులు రఫీ,గుడిసె శేషయ్య,కళ్ళ గంగేశ్వరావు,పప్పు బుజ్జి ,జాజుల అవతారం,తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఆనం ను కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు, కలంకౌంటర్ :** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రేణిగుంట విమానాశ్రయంలో మంత్రి ని కలిసి తన కుటుంబ సభ్యులను ఆయనకు పరిచయం చేశారు. కందుకూరు నియోజవర్గంలో దేవాలయాల అభివృద్ధిపై ఆనం రామనారాయణ రెడ్డి తో చర్చించారు. కొత్తగా నిర్మించాల్సిన దేవాలయాల ప్రతిపాదనలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అక్కడే ఉన్న తిరుపతి కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లును ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పరిచయం చేసుకుని మాట్లాడారు.

# నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడికి గట్టి చర్యలు తీసుకోవాలి - ఎస్పీ హర్షవర్ధన్ రాజు

## -ఉలవపాడు స్టేషన్ను సందర్శించిన ఎస్పీ









**కందుకూరు,కలంకౌంటర్ :** ప్రకాశం జిల్లాలో కందుకూరు సబ్ డివిజన్ ను కలపటం (విలీనం) ప్రక్రియలో భాగంగా ఉలవపాడు పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును, కేసుల నమోదు, ప్రజలకు అందుతున్న సేవలు, శాంతి భద్రతలను క్షత్ర స్థాయిలో పరిశీలించడానికి ఉలవపాడు పోలీస్ స్టేషన్ మంగళవారం జిల్లా ఎస్పీ విష్ణువర్ధన్ రాజు సందర్శించి పోలీస్ స్టేషన్ ఆవరణాన్ని,గదులను, రిసెప్షన్ కౌంటర్, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పట్టుబడిన వాహనాలు మరియు తదితర రికార్డులను క్షణ్ణంగా తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. పోలీస్ స్టేషన్ లో పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని వాటిని త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి తక్షణమే పిర్యదుదారులకు పరిష్కారం అందించాలని, మహిళల భద్రత విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, మహిళలు/చిన్నారులపై జరిగే అకృత్యాలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. చెడు నడతకలిగిన వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ వాడాలని, రోడ్డు భద్రత నియమాలు పాటించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పండుగలు, ఉత్సవాల సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్టేషన్ విలీనంతో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, పోలీస్ సేవలు మరింత వేగవంతంగా, సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ఫిర్యాదులపై సత్వర స్పందన, కేసుల దర్యాప్తులో నాణ్యత, రికార్డుల నిర్వహణలో స్పష్టత ఉండాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ గారు పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గుడ్లూరు పోలీస్ పరిధిలో ఉన్న ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను మరియు రామాయపట్నం పోర్ట్ ప్రాంతాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ. ఈ సందర్భంగా ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్‌లో కొనసాగుతున్న నిర్మాణ పనులు, కార్మికుల భద్రత, పారిశ్రామిక కార్యకలాపాలు మరియు భవిష్యత్ ప్రణాళికలపై జిల్లా ఎస్పీ కి వివరించారు. నిర్మాణ ప్రాంతాల్లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం రామాయపట్నం పోర్ట్ నిర్మాణ ప్రాంతాన్ని జిల్లా ఎస్పీ పరిశీలించారు. పోర్ట్ అధికారులు అక్కడ జరుగుతున్న పనులు, స్థితిగతులను జిల్లా ఎస్పీ కి వివరించారు. పోర్ట్ పరిధిలో భద్రతా ఏర్పాట్లు, పోర్ట్ అభివృద్ధి నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోనే పోర్టు ఒక ముఖ్యమైన ప్రాంతమని, పోర్టు యాజమాన్యం సమన్వయముతో భద్రతను పటిష్టంగా ఉంచాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట ఎస్బి డిఎస్పీ చిరంజీవి, కందుకూరు డిఎస్పీ సిహెచ్. వి. బాలసుబ్రమణ్యం, కందుకూరు సిఐ షైక్ అన్వర్ బాషా, గుడ్లూరు సీఐ జి.మంగారావు, ఉలవపాడు ఎస్సై సుబ్బారావు, గుడ్లూరు ఎస్సై వెంకటరావు సిబ్బంది ఉన్నారు.

# వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలి.. పెడన సీఐ నాగేంద్రప్రసాద్



**బంటుమిల్లి,కలంకౌంటర్ :** ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలని పెడన సీఐ నాగేంద్రప్రసాద్ అన్నారు మంగళవారం బంటుమిల్లి సమీపంలోని జాతీయ రహదారి 216 లో నారాయణపురం క్రాస్ రోడ్డు వద్ద వాహనదారులకు హెల్మెట్ దారుణపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా పలు వాహనదారులను ఆపి హెల్మెట్ ధరించకపోవడంపై వారికి గట్టిగా క్లాస్ తీసుకున్నారు. రోడ్ సేఫ్టీ లో భాగంగా హెల్మెట్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి ఎస్ఐ ఏ గణేష్ కుమార్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# సంవత్సరాలు మారుతున్నా జాబ్ క్యాలెండర్ కు దిక్కులేదు: షర్మిల

**విజయవాడ, కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా, ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ ఇస్తామన్న హామీని నెరవేర్చకుండా నిరుద్యోగ యువతను ఘోరంగా వంచిస్తున్నారని ఆమె మండిపడ్డారు. ఇది జాబ్ క్యాలెండర్ కాదని, యు-వతను దగా చేసిన ꞉దగా క్యాలెండర్꞉, హామీని అపహాస్యం చేసిన ꞉జోక్ క్యాలెండర్꞉ అని ఆమె అభివర్ణించారు. సంవత్సరాలు మారుతున్నా జాబ్ క్యాలెండర్ కు దిక్కులేదంటూ ట్వీట్ చేశారు. ఆమె సోషల్ మీడియాలో స్పందిస్తూ, ్గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాటు జాబ్ క్యాలెండర్ పేరుతో యువత చెవుల్లో పూలు పెడితే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏకంగా క్యాలీఫ్లవర్లు పెడుతోంది. అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. 2025 జనవరి 1న ఇస్తామన్న క్యాలెండర్ ఏమైందని, ఇప్పుడు రెండో ఏడాది కూడా దాని ఊసెత్తకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఎన్నికల ముందు ఉద్యోగాల పేరుతో ఆశ చూపి, భారీగా ఓట్లు దండుకుని, ఇప్పుడు వారి జీవితాలతో చెలగాటమాడటం ప్రభుత్వానికి తగదని హితవు పలికారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 50 లక్షల మంది నిరుద్యోగ యువత జాబ్ క్యాలెండర్ కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాల కోసం ఉన్న ఆస్తులు అమ్ముకుని మరీ కోచింగ్ సెంటర్లకు వేలకు వేలు ఫీజులు చెల్లిస్తున్నారని, ప్రభుత్వం నుంచి స్పష్టత లేక వారు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో కలిపి సుమారు 2 లక్షలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు అంచనా ఉందని, అయినా ప్రభుత్వం వాటి భర్తీపై ఎందుకు నిర్లక్ష్యం వహిస్తోందని నిలదీశారు. ఇదిగో, అదిగో꞉ అని ఊరించడం మానుకుని, ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షల ఉద్యోగాల భర్తీకి తక్షణమే జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని రాష్ట్ర నిరుద్యోగుల పక్షన ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు వైఎస్ షర్మిల స్పష్టం చేశారు.

# ఇసుక వ్యవస్థలో లోపాలు సరిదిద్దాలి ఉ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టమైన ఆదేశాలు

## -కలెక్టరేట్‌లో మైన్స్ శాఖ పనితీరుపై సమీక్ష సమావేశం మంత్రి కొల్లు రవీంద్ర





**రాజమహేంద్రవరం,కలంకౌంటర్ :** దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో ఉచిత ఇసుక పాలసీని అమలు చేస్తున్నామని, అయినప్పటికీ ఇసుక లభ్యత ఉన్న ప్రాంతాల్లో కూడా కొన్ని సమస్యలు ఉన్నాయని , వాటిని గుర్తించి సమర్థవంతంగా అధిగమించాలని ప్రజలకు ఉచిత ఇసుక పంపిణీ చేయడం పై దృష్టి సారించాలని రాష్ట్ర ఎక్సైజ్ మైన్స్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మంగళవారం రాజమహేంద్రవరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మైన్స్ శాఖ పనితీరుపై రాష్ట్ర మైన్స్ & జియాలజీ మంత్రి కొల్లు రవీంద్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో ఇసుక సరఫరా, ఉచిత ఇసుక పాలసీ అమలు, అక్రమ తవ్వకాలు, రవాణా నియంత్రణ, ప్రజల సంతృప్తి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. సమీక్ష సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గతంలో ఇసుక విధానాల్లో జరిగిన లోపాల కారణంగా భవన నిర్మాణ రంగం వెనుకబడిందని, ఇప్పుడు అలా జరగకుండా అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని ఆదేశించారు. ఇసుక రీచ్‌ల నిర్వాహకులు అపరాధ రుసుములపై చేసిన ఆరోపణలను పరిశీలిస్తామని, అయితే చట్టబద్ధమైన విధానాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఇసుక లభ్యమయ్యే విషయంలో లోపాలను వెంటనే గుర్తించి సరిదిద్దాలని, ఇసుక రవాణాలో బిల్లులు తప్పనిసరిగా ఉండాలని, అక్రమ రవాణా, అధిక లోడ్, అక్రమ మైనింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజల సంతృప్తి ముఖ్యమని, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఇసుక రవాణా విషయంలో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని గుర్తుచేశారు. పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ సర్వేలో గత మూడు నెలల్లో సుమారు 10 శాతం పెరుగుదల నమోదవడం సానుకూల పరిణామమని, ఈ స్థాయిని మరింత పెంచేలా క్షేత్రస్థాయిలో పనితీరు మెరుగుపరచాలని సూచించారు. జిల్లా కలెక్టర్ (ఎఫ్ఏసి) / జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ మాట్లాడుతూ, మంత్రి వర్యులు చేసిన సూచనల మేరకు జిల్లా యంత్రాంగం తరపున అన్ని రకాల చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉచిత ఇసుక పాలసీని సమర్థవంతంగా అమలు చేయడంపై దృష్టి సారిస్తామని, అదే సమయంలో అధిక లోడ్, అక్రమ మైనింగ్, అక్రమ రవాణాపై గనులు, పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖల సమన్వయంతో కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ మాట్లాడుతూ, ఇసుక లారీలలో ఓవర్‌లోడింగ్ కారణంగా రహదారి ప్రమాదాలు పెరిగి ప్రాణనష్టం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని నివారించేందుకు ఇసుక లారీలపై కఠిన పర్యవేక్షణ చేపట్టి అధిక లోడ్‌ను అరికట్టాలని, అలాగే నదుల్లో బోట్ల ద్వారా జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలను పూర్తిగా కట్టడి చేయడానికి పోలీస్ శాఖ ఇతర విభాగాలతో సమన్వయంగా పనిచేస్తుందని తెలిపారు. జిల్లా గనులు & భూగర్భ శాఖ అధికారి డి. ఫణి భూషణ్ రెడ్డి జిల్లా ప్రగతిపై వివరాలు తెలియజేస్తూ,"స్వామీ ద్వారా రియల్‌టైమ్ డిజిటల్ ట్రాకింగ్ అమలుతో పారదర్శకత పెరిగిందన్నారు. జిల్లాలో 77 చట్టబద్ధ అనుమతులున్న ఇసుక రీచ్‌లలో సుమారు 4.13 కోట్ల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని, అదనంగా అనుమతుల ప్రక్రియలో ఉన్న 43 రీచ్‌లలో 1.36 కోట్ల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ ఉందన్నారు. అక్రమ రవాణాపై చర్యలతో సరిహద్దు గ్రామాల్లో ఇసుక బుకింగ్‌లు సుమారు 83 శాతం తగ్గాయని, గ్రావెల్, ఓపెన్ ఎర్త్, రోడ్ మెటల్ అక్రమ తవ్వకాలపై రూ.39.31 లక్షల జరిమానా వసూలు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ (ఎఫ్ఏసి)/జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్, శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, ముప్పిడి వెంకటేశ్వరరావు, జిల్లా మైన్స్ అధికారి డి. ఫణి భూషణ్ రెడ్డి, ఆర్డీవో రాణి సుస్మితతో పాటు మైన్స్, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, గ్రౌండ్ వాటర్, ఇరిగేషన్ అధికారులు, బోట్స్‌మాన్ సొసైటీ, క్వారీ యూనియన్, ఇసుక రీచ్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విజయవాడలో 'అమరావతి ఆవకాయ ఫెస్టివల్'కు సర్వం సిద్ధం

**● తెలుగు సినిమా, సాహిత్యం, కళల వైభవాన్ని చాటి చెప్పేలా జనవరి 8 నుంచి 10 వరకు ఘనంగా వేడుకలు ● మంత్రి కందుల దుర్గేష్ ఆదేశాలతో పున్నమిఘాట్, భవాని ద్వీపంలో ఫెస్టివల్ నిర్వహణ కు సంబంధించిన ఏర్పాట్లు పరిశీలించిన పర్యాటకశాఖ ఎండి ఆమ్రపాలి**





**విజయవాడ,కలంకౌంటర్ :** తెలుగు సినిమా, సాహిత్యం, కళల వైభవాన్ని చాటి చెప్పేలా, తెలుగువారి సంప్రదాయానికి, రుచికి నిలువుటద్దమైన ఆవకాయను విశ్వవ్యాప్తం చేస్తూ విజయవాడ వేదికగా జరగనున్న 'అమరావతి ఆవకాయ ఫెస్టివల్' కు సర్వత్రా రంగం సిద్ధమైంది. ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మరియు టీమ్‌వర్క్ ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో 2026 జనవరి 8 నుండి 10 వరకు మూడు రోజుల పాటు విజయ వాడలోని కృష్ణా నది ఒడ్డున ఉన్న పున్నమి ఘాట్ , భవాని ఐలాండ్ లలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్న ఈ వేడుకల ఏర్పాట్లను మంత్రి కందుల దుర్గేష్ ఆదేశాలతో పర్యాటక శాఖ ఎం.డి. ఆమ్రపాలి కాట స్వయంగా పర్యవేక్షించారు. మంగళవారం పున్నమి ఘాట్ మరియు భవాని ఐలాండ్ ప్రాంతాల్లో పర్యటించిన ఆమ్రపాలి కాట, పర్యాటక శాఖ అధికారులతో కలిసి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా టీమ్ వర్క్ సంస్థ ప్రతినిధులు, ఈవెంట్ ఆర్గనైజర్లతో సమావేశమై పలు కీలక సూచనలు చేశారు. ఆంధ్రప్రదేశ్ ను సాంస్కృతిక మార్పిడికి, కళాత్మకమైన భాగస్వామ్యానికి ఒక శక్తివంతమైన గమ్యస్థానంగా తీర్చిదిద్దే క్రమంలో మూడు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, రుచికరమైన వంటకాల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. పర్యాటకుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఎండి ఆమ్రపాలి కాట అధికారులను ఆదేశించారు. సీటింగ్ అరేంజ్మెంట్, ట్రాఫిక్ ప్రణాళికపై ప్రత్యేకంగా చర్చించారు. సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, పారిశుధ్యం మరియు ప్రవేశ మార్గాల వద్ద పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి అమరావతి ఆవకాయ ఫెస్టివల్ మంచి వేదికగా ఉపయోగపడుతుందని మంత్రి కందుల దుర్గేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పర్యాటక శాఖ ఎండి ఆమ్రపాలి కాట మాట్లాడుతూ.. ::అమరావతి ఆవకాయ ఫెస్టివల్ కేవలం ఒక ప్రదర్శన మాత్రమే కాదు, ఇది మన సంస్కృతిని ప్రతిబింబించే చారిత్రాత్మక ఘట్టం. పర్యాటక శాఖ, పోలీస్ విభాగం మరియు ఈవెంట్ నిర్వాహకులు సమన్వయంతో పని చేసి ఈ వేడుకను విజయవంతం చేయాలి,:: అని పిలుపునిచ్చారు. మూడు రోజుల పాటు సాగే ఈ వేడుకలో భాగంగా తెలుగు సినిమా మూలాలు, సాహిత్య నేపథ్యం, నేటి మార్పులపై చర్చలు, ప్రదర్శనలు జరుగుతాయన్నారు. కవిత్వం, ముషాయిరా (తెలుగు మరియు ఉర్దూ), నృత్యం, సంగీతం మరియు థియేటర్ లపై , తోలుబొమ్మలాట, నృత్యం, సంగీతం మరియు నాటకరంగంపై శిక్షణ తరగతులు నిర్వహించబడుతాయన్నారు. హెరిటేజ్ వాక్ (వారసత్వ యాత్రలు), ఘాట్ ఫెర్రీ ప్రయాణాలు మరియు రుచికరమైన స్థానిక వంటకాలతో కూడిన ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్లు తెలిపారు. ఈ ఉత్సవం పట్ల ఇప్పటికే ప్రజల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. పర్యాటకులు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఉన్నందున, అందరికీ ఆహ్లాదకరమైన మరియు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే తమ ప్రాధాన్యత అని అధికారులు తెలిపారు.

# అగ్ని ప్రమాద బాధితులకు 20,000వేల రూపాయల విలువైన సహాయం అందజేసిన లంకిశెట్టి బాలాజీ...




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం పెడన నియోజకవర్గాలలో జరిగిన రెండు అగ్నిప్రమాద బాధిత కుటుంబాలకు మంగళవారం లంకి శెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో చేయూత కార్యక్రమం మచిలీపట్నంలో జరిగింది. ఈసందర్భంగా లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ పెడన నియోజకవర్గ గూడూరు గ్రామంలో డిసెంబర్ 15 పండ్లు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న పల్లి సింహాద్రి ఇల్లు షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నికి ఆహుతి అయినదని అలాగే బందరు నియోజకవర్గ డిసెంబర్ 30 రాత్రి అమాని కాలనీ కి చెందిన దేవాలయంలో అర్చక వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నిరుపేద బ్రాహ్మణా లైన కందుకుర్తి వెంకటేశ్వర శాస్త్రిమారుతి దంపతుల ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా అగ్నికి ఆహుతి కట్టుబట్టలతో ప్రాణాలు దక్కించుకున్నారని బాలాజీ పేర్కొన్నారు. మంగళవారం మచిలీపట్నం లంకిశెట్టి కార్యాలయంలో రెండు కుటుంబాలకు నగదు, వంట సామాగ్రి, బట్టలు, నిత్యవసర సరుకులు, దుప్పట్లు, చాపలు, 20వేల రూపాయలు విలువైన వస్తువులను అందజేశారు. ప్రభుత్వాలు మేలుకొని అగ్ని ప్రమాద బాధితుల నష్ట నివారణ కొరకు ప్రత్యేక చట్టాన్ని ఏర్పాటు అంచనాలు రూపొందించి జరిగిన నష్టాన్ని అందించే విధంగా చట్టాలు తీసుకురావాలని ప్రభుత్వం ఇచ్చే 5,000 వేల రూపాయలు అగ్ని ప్రమాద బాధితులకు ఏమాత్రం సరిపోవటం లేదని బాలాజీ ఆక్షేపించారు. ఈ రెండు కుటుంబాలను మానవతావాదులు స్వచ్ఛంద సంస్థలు ఆదుకోవాలని లంకిశెట్టి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు వాలిశెట్టి తిరుమలరావు గద్దం రాజు మాట్లాడుతూ ప్రభుత్వపరంగా నూతన ఇంటి నిర్మాణానికి ప్రభుత్వ పథకం వర్తించేలా అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో 15 వార్డు మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజ,సాఫ్ట్వేర్ ఇంజనీర్ లంకిశెట్టిదీపక్ కూటమి నాయకులు గద్దంరాజు,వాలిశెట్టి తిరుమలరావు,ఈడే వెంకటేశ్వరరావు, భరత్, మాదిరెడ్డి అంజిబాబు, ప్రసాద్, మాదిరెడ్డి బాబా లంకిశెట్టి ఫ్రెండ్ సర్కిల్ సభ్యులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల ఉద్యోగులు ధర్నా

## –మోపిదేవి కేడీసీసీ బ్రాంచ్ వద్ద రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న సిబ్బంది



**మోపిదేవి,కలంకౌంటర్ :** సహకార సంఘాల ఉద్యోగుల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ మోపిదేవి కేడీసీసీ బ్యాంకు వద్ద మంగళవారం ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ధర్నాలో సహకార సంఘాల ఉద్యోగులు అందరూ పాల్గొన్నారు. సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సహకార సంఘాల ఉద్యోగులు నినాదాలు చేశారు. కేడీసీసీ బ్రాంచ్ దగ్గర ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల జేఏసీ పిలుపుమేరకు మోపిదేవి, కేడీసీసీ బ్రాంచి పరిధిలోని అన్ని వ్యవసాయ సహకార పరపతి సంఘాల కార్యదర్శిలు మరియు సిబ్బంది కలిసి రిలే నిరాహార దీక్షలో మంగళవారం పాల్గొన్నారు. సహకార సంఘ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం కోరుతూ వారు ఈ దీక్షలు చేపట్టారు. ప్రధానంగా వారి డిమాండ్స్ ను నెరవేర్చాలని కోరారు. పిఎసిఎస్ ఉద్యోగుల ఆర్గనైజర్ నాగ మునీంద్ర రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పిఎసిఎస్ కార్యదర్శిలు, సిబ్బంది కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు. ఈనెల ఆరో తేదీ నుండి తొమ్మిదవ తేదీ వరకు పిఎసిఎస్ లు సిబ్బంది ఈ రిలే నిరాహార దీక్షలో పాల్గొంటారని తెలిపారు. పిఎసిఎస్ లు నాలుగు రోజులు పాటు పని చేయవని తెలిపారు. మోపిదేవి బ్రాంచ్ వద్ద నాలుగు రోజులపాటు రిలే నిరాహార దీక్షలు జరుగుతాయని తెలిపారు.

# విశ్రాంతి భవనం ప్రారంభించాలి



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** అధికారులు రోగుల పట్ల విజ్ఞతతో మెలుగుతూ ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న విశ్రాంతిభవనాన్ని మరలా ప్రారంభించాలని కృష్ణా జిల్లా బీసీ సంక్షమ సంఘం అధ్యక్షులు సేకు బోయిన సుబ్రమణ్యం డిమాండ్ చేశారు. స్థానిక ఈడేపల్లి లోని బీసీ సంక్షమ సంఘం కార్యాలయం లో మంగళవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులకు సౌకర్యార్థం 2020లో మెగాస్టార్ చిరంజీవి రాజ్యసభ సభ్యుడుగా ఉన్న సమయంలో 20 లక్షల వ్యయంతో ప్రస్తుతం ఉన్న సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో విశ్రాంతి భవనాన్ని నిర్మించడం జరిగింది,ఎంతో మంది చికిత్స కోసం ఆస్పత్రికి చేరుకోగా వారికి సహాయర్థం ఎవరో ఒకరు వస్తారు. వారు ఇబ్బంది పడకుండా ఉండడం కోసం ఆ భవన నిర్మించడం ఆనాడు జరిగింది,రోగి తరపున వచ్చిన బంధువులు భోజనాలు చేయడానికి విశ్రాంతి తీసుకోవడానికి సౌకర్యార్థం ఆ భవనాన్ని నిర్మించడం జరిగిందని ఆయన అన్నారు. దాన్ని ప్రస్తుతం ల్యాబ్ కింద వాడుకోవడం చాలా దారుణమని ప్రస్తుతం రోగుల కోసం వచ్చేవాళ్ళు విశ్రాంతి తీసుకోవడానికి ఆ ప్రాంతంలో ఏ విధమైన సౌకర్యాలు లేవు దానివల్ల వచ్చిన రోగుల బంధువులు నానా ఇబ్బందులు పడాల్సి అనే ఆవేదన వ్యక్తం చేశారు. 20 లక్షల వ్యయంతో ఆనాడు మెగాస్టార్ చిరంజీవి ఎంపీ నిధుల్ని వెచ్చించగా నేడు పాలకవర్గం రోగి బంధువుల ఇబ్బందులను పట్టించుకోకుండా చూడడం చాలా దారుణం. రోగితరు బంధువులు విశ్రాంతిభవనం లేకపోవడం వల్ల ఎక్కడపడితే అక్కడ భోజనాలు చేసి ఆ ప్రాంతాన్ని అంతా ఇబ్బంది గురయ్యాలా చేస్తున్నారు? ఇబ్బందులు పడుతున్నారు,వాళ్ల ఇబ్బందులను ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ దృష్టిలో ఉంచుకొని ఆ ల్యాబ్ ను ఖాళీ చేయించి రోగుల కు, రోగి బంధువులకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత ఆవిడ పై ఉందని బీసీ సంక్షమం తరపున మా అభిప్రాయమని ఆయన అన్నారు. ప్రస్తుతం మన రాష్ట్రానికి డిప్యూటీ సీఎం అయిన పవన్ కళ్యాణ్ దీనిపై దృష్టి సారించాలని నా విజ్ఞప్తి చేస్తున్నానని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జోగి శివ, భోగి రెడ్డి సుభాని, నిక్క రాధాకృష్ణ, బెల్లంకొండ రవి, బోయిన సాంబ, ఎం రామరాజు, చేయబోయిన కోటేశ్వరరావు, బోయిన రమేష్, ఎం గోపి తదితరులు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి మానసిక పరిస్థితి బాగోలేదు

**● జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ● ఏపీని తానే అభివృద్ధి చేసినట్లు భ్రమలో బతికేస్తున్నారు ● రైతుల సంక్షమ ప్రభుత్వం మాది ● అపద్కాలంలో రైతన్నలను ఆదుకున్నాం ● పట్టాదారుల పాస్ బుక్ లపై రాజముద్రతో రైతులకు సర్వ హక్కులు ● సర్వారాయ సాగర్ సమస్య పరిష్కారానికి కృషి ● గత ప్రభుత్వంలో అక్రమాలను ఒక్కొక్కటిగా వెలికి తీస్తున్నాం ● అక్రమార్కెవరినీ వదలిపెట్టే ప్రసక్తేలేదు : మంత్రి సవిత ● కడప జిల్లా వీరప్పనాయునిపల్లెలో ఉల్లి రైతులకు నష్టపరిహారం పంపిణీ చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత**




**కడప,కలంకౌంటర్ :** గత ప్రభుత్వంలోని అక్రమాలకు ఒక్కొక్కటిగా వెలికి తీస్తున్నామని, అక్రమార్కులెవరినీ వదలే ప్రసక్తే లేదని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత స్పష్టంచేశారు. లండన్ మందులు వాడినా జగన్ మానసిక పరిస్థితి బాగాలేదని, రాష్ట్రాన్ని తానే అభివృద్ధి చేసినట్లు భ్రమపడుతున్నారని ఎద్దేవా చేశారు. రైతుల సంక్షమ కూటమి ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని, పంట నష్టపరిహారాన్ని సకాలంలో అందించి అండగా నిలిచిందని తెలిపారు. కమలాపురం నియోజక వర్గం వీరప్పనాయునిపల్లెలో స్థానిక ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి, జిల్లా కలెక్టర్ సీహెచ్.శ్రీధర్ తో కలిసి మంగళవారం ఉల్లి రైతులకు నష్టపరిహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, రైతు సంక్షమమే సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, ఇతర కారణాలతో రైతుల ఇబ్బందుల పాలైనప్పుడు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. కర్నూలు, కడప జిల్లాలకు చెందిన 37,752 మంది ఉల్లి రైతులకు ఎకరాకు రూ.20 వేల చొప్పున రూ.128.33 కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. కడప జిల్లా ఉల్లి రైతులకు రూ.28.40 కోట్లకు పైగా కోట్ల పరిహారం అందజేశామన్నారు. కమలాపురం నియోజకవర్గ రైతులకు రూ.11.32 కోట్లు, మైదుకూరు రైతులకు రూ.7.73 కోట్లు, పులివెందుల రైతులకు రూ.6.16 కోట్లు, జమ్మలమడుగు రైతులకు రూ.2.99 కోట్లు అందజేశామన్నారు. చిన్న రైతు,పెద్ద రైతు అన్న తేడా లేకుండా అందరికీ న్యాయం చేశామన్నారు. కోకో పొగాకు, మామిడి, మిర్చి రైతులకు ధరల వల్ల నష్టపోకుండా మద్ధతు ధర అందజేశామన్నారు. అన్నదాత సుఖీభవ కింద రెండు విడతలుగా 46 లక్షలకు పైగా రైతులకు 6,310 కోట్లు అందజేశామన్నారు. కూటమి వ్యవసాయం యాంత్రీకరణకు అధిక ప్రాధాన్యమిస్తోందని, డ్రిప్ ఇరిగేషన్ కు ప్రోత్సాహమిస్తోందని వెల్లడించారు. సర్వారాయ సాగర్ ప్రాజెక్టు కాలువల నిర్మాణానికి సీఎం చంద్రబాబు సుముఖతతో ఉన్నారని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని మంత్రి సవిత వెల్లడించారు.

**జగన్ మానసిక పరిస్థితి బాగోలేదు...** గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలను ఒక్కొక్కటిగా వెలికి తీసుకున్నామని, అక్రమార్కులెవరినీ వదలిపెట్టే ప్రసక్తే లేదని మంత్రి సవిత స్పష్టంచేశారు. జగన్ రెడ్డి మానసిక పరిస్థితి రోజు రోజుకూ దిగజారిపోతోందని, ఆయనకు లండన్ మందులు పని చేయనట్లుందని, ఏపీని తానే అభివృద్ధి చేసినట్లు భ్రమలో బతికేస్తున్నారని ఎద్దేవా చేశారు. భోగాపురం ఎయిర్ పోర్టు తానే నిర్మించానని, విశాఖకు డేటా సెంటర్ ను కూడా తెచ్చింది ఆయనేనని జగన్ చెప్పుకోవడం ఆయన దిగజారిన మానసిక పరిస్థితికి అద్దం పడుతోందన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణం క్రెడిట్ అంతా సీఎం చంద్రబాబుదేనన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిచిపోవడానికి కారణం జగనేనని మంత్రి సవిత స్పష్టంచేశారు. ఆయన అసమర్థత వల్ల ఆ ప్రాజెక్టు నిలిచిపోయిందన్నారు.

# తీర ప్రాంత అడవుల రక్షణ ఆక్రమణల నిరోధంపై దృష్టి

(మొదటిపేజీ తరువాయి)



కూడా ఉపయోగపడే విధంగా మొక్కలు పెంచే విధంగా ప్రణాళికలు రూపొందించాలి. మిస్టీ, కాంపా, గ్రీన్ క్లైమెట్ ఫండ్ తో పాటు సీఎస్ఆర్ నిధులు, ఉపాధి హామీ నిధులతో పెద్ద ఎత్తున చెట్లు నాటే విధంగా ప్రణాళికలు రూపొందించాలి. స్థానిక సమాజాలను ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేస్తూ.. ఉన్న మొక్కలను రక్షించడం, తీర ప్రాంతం వెంబడి ఆక్రమణలను నిరోధించడంపై దృష్టి సారించాలి.

**50 శాతం గ్రీన్ కవర్ మనకు ప్రతిష్టాత్మక కార్యక్రమం..** 50 శాతం గ్రీన్ కవర్ గౌరవ ముఖ్యమంత్రి గారు మనకు ప్రత్యేకంగా అప్పగించిన కార్యక్రమం. దాన్ని పూర్తి చేయాల్సిన బాధ్యత నాతోపాటు అందరిపైనా ఉంది. గ్రీన్ వాల్ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్తే గ్రీన్ కవర్ కూడా పెంచినవారమవుతాము. జిల్లాల వారీగా ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖలన్నింటినీ భాగస్వామ్యం చేయాలి. మొక్కలు నాటేందుకు అనుకూలంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి కలెక్టర్ల ఆధ్వర్యంలో ఇతర శాఖలను సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించాలి. అటవీశాఖతో పాటు ఉద్యానశాఖ, నీటిపారుదల, గిరిజన సంక్షమ శాఖ, హెచ్.ఆర్.డి., పరిశ్రమలు, కాలుష్య నియంత్రణ మండలి తదితర విభాగాల సమన్వయంతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలి. వారం వారం లక్ష్యాలకు అనుగుణంగా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలి. గ్రీన్ వాల్, గ్రీన్ కవర్ పనుల్లో కచ్చితమైన పురోగతి కనబడాలి.

**నోటిఫై కాని మడ అడవుల గుర్తింపుకు కృషి..** రాష్ట్రవ్యాప్తంగా 10 వేల ఎకరాల విస్తీర్ణంలో నోటిఫై కాని మడ అడవులు ఉన్నట్టు శాటిలైట్ ద్వారా గుర్తించాం. ఆ పది వేల ఎకరాలు కూడా నోటిఫై చేసి అటవీ శాఖకు అప్పగించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. ముందుగా అటవీశాఖ పరిధిలో లేని ఈ మడ విస్తీర్ణంలో ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలి. మడ అడవుల రక్షణతోపాటు గ్రేట్ గ్రీన్ వాల్ ఆవశ్యకతపై తీర ప్రాంత ప్రజలు, నాయకులకు ప్రత్యేక అవగాహక కార్యక్రమాలు నిర్వహించాలి. గ్రీన్ వాల్, గ్రీన్ కవర్ లో భాగస్వామ్యం కావాల్సిన ప్రతి శాఖ విడివిడిగా సమీక్షలు ఏర్పాటు చేయాలి. అన్ని శాఖల సమన్వయంతో ఒక సమావేశం ఏర్పాటు చేసి ప్రాజెక్టులు ముందుకు తీసుకువెళ్లాలి. ఈ ప్రక్రియ మొత్తం జనవరి నెలాఖరు లోపు పూర్తి చేయాల"న్నారు.

ఈ సమావేశంలో అటవీ, పర్యావరణ శాఖల ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండే, అటవీశాఖ సలహాదారుడు మల్లికార్జునరావు, పీసీసీఎఫ్ పి.వి. చలపతిరావు, అడిషనల్ పీసీసీఎఫ్ శాంతిప్రియ పాండే, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**ప్రొద్దుటూరు నియోజక వర్గం గ్రామీణ రోడ్లకు రూ.10 కోట్లు..** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని ప్రొద్దుటూరు శాసన సభ్యులు వరదరాజుల రెడ్డి కలిశారు. మంగళవారం వెలగపూడిలోని సచివాలయంలో జరిగిన ఈ భేటీలో ప్రొద్దుటూరు నియోజకవర్గంలో గ్రామీణ రహదారుల అభివృద్ధికి సహకరించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ముఖ్యంగా పంట పొలాల మధ్య రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యమివ్వాలని కోరారు. ప్రొద్దుటూరు నియోజకవర్గం పరిధిలో పండ్ల తోటలు అధికంగా ఉన్న నేపథ్యంలో రోడ్డు సౌకర్యం కల్పిస్తే మార్కెటింగ్ సదు-పాయాలు మెరుగవుతాయని, ప్రొద్దుటూరు హార్టికల్చర్ హబ్ గా ఎదుగుతుందని వివరించారు. సాస్కీ పథకం కింద ఇప్పటికే ప్రొద్దుటూరు నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి దాదాపు రూ. 10 కోట్లు కేటాయించినట్టు పవన్ కళ్యాణ్ తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో మరిన్ని నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్టు స్పష్టం చేశారు.

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com